**Eenadu**

# వయోపరిమితి ఉత్తర్వుల తర్వాతే ఎస్సై ప్రకటన

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సై ఉద్యోగాల భర్తీ ప్రకటనకు మరికొంత సమయం పట్టే అవకాశముంది. ప్రధానంగా వయోపరిమితి పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చిన తర్వాతే ఈ ప్రకటన జారీ చేయాలన్న ఆలోచనలో ఏపీ పోలీసు నియామక మండలి అధికారులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ప్రకటన (నోటిఫికేషన్) విడుదల చేసినప్పటికీ వయోపరిమితి పెంపుపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అయితే వయోపరిమితి పెంపుపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని తాజాగా ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రకటించిన నేపథ్యంలో త్వరలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. పూర్తి ఉత్తర్వులు వెలువడిన వెంటనే దానికనుగుణంగా ప్రకటన విడుదల చేస్తే అభ్యర్థుల్లోనూ ఎలాంటి గందరగోళానికి తావుండదనేది అధికారుల భావన.